ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH
Thursday , September 8, 2005

# శోభరాజుకు 'అభినవ అన్నమయ్య' బిరుదు ప్రదానం

ఈనాడు - ఇంటర్‌నెట్ డెస్క్



డల్లాస్ నగరంలో తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ టెక్సాస్(టాంటెక్స్), ఆసియన్ ఆర్ట్సులు సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖ గాయని శోభరాజు చేసిన కచేరి శ్రోతలను అలరించింది. కార్యక్రమానికి 'టాంటెక్స్' ట్రస్ట్‌బోర్డు అధ్యక్షుడు ప్రసాద్ తోటకూర స్వాగతోపన్యాసం చేశారు. శోభరాజు గానం చేసిన 'అదివో అల్లదివో శ్రీ హరివాసము' 'బ్రహ్మమొక్కటే' ... తదితర సంకీర్తనలు శ్రోతలను భక్తిపారవశ్యంలో ముంచెత్తాయి. 14 సంవత్సరాల ప్రాయం నుంచే శోభరాజు అన్నమయ్య సంకీర్తనలను గానం చేస్తున్నారు. ఆమెకు 'టాంటెక్స్' వారు 'అభినవ అన్నమయ్య' అనే బిరుదును ప్రదానం చేశారు. డా. రాఘవేంద్రప్రసాద్,మూర్తి ములుకుట్లలు డా. శోభరాజును సన్మానించారు. డా. శర్మ గుంటూరి వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది.